
రామాయంపేట బీసీ కాలనీలో మాట్లాడుతున్న అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి


పద్మాదేవేందర్‌రెడ్డిపై పూలవర్షం కురిపిస్తున్న బీసీ కాలనీ వాసులు


మహిళలను ఆలింగనం చేసుకుంటున్న పద్మాదేవేందర్‌రెడ్డి

# మీ ఆడబిడ్డగా ఆశీర్వదించండి

- మిమ్మల్ని కడుపులో పెట్టుకుని చూసుకుంటా
- ప్రతిపక్షాలను నమ్మితే బూడిదలో పోసిన పన్నీరే
- మైనంపల్లికి ఇప్పుడు గుర్తుకొచ్చారా మెదక్ ప్రజలు
- అవగాహన లేకుండా మాట్లాడుతున్న రోహిత్
- కేసీఆర్ కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- పద్మాదేవేందర్‌రెడ్డి ప్రచారానికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు
- బీసీ కాలనీలో పూలవర్షం కురిపించిన కాలనీ వాసులు


మూడో వార్డులో పద్మాదేవేందర్‌రెడ్డికి హారతి ఇచ్చి పసుపు కుంకుమ అందిస్తున్న మహిళలు


పద్మాదేవేందర్‌రెడ్డికి గొంగడి బహూకరిస్తున్న గొంగళ్ల వెంకన్న

రామాయంపేట, నవంబర్ 16: రామాయంపేట పురపాలికలోని కేసీఆర్ కాలనీని ఆదర్శంగా తీర్చి దిద్దుతానని, పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం రామాయంపేట పురపాలికలోని మూడు, నాలుగు, ఐదు వార్డులతో పాటు కేసీఆర్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా కేసీఆర్ కాలనీకి చేరుకున్నారు. కాలనీలో ప్రజలు పద్మాదేవేందర్‌రెడ్డికి పూలవర్షం కురిపిస్తూ మహిళలు మంగళహారతులు సమర్పించి నుదిటిపై తిలకం దిద్దారు. జై పద్మాదేవేందర్‌రెడ్డి అంటూ యూత్ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ రోడ్‌షో నిర్వహించారు. ఎమ్మెల్యే సైతం ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. అక్కడకు వచ్చిన వారంతా పేదలందరికీ కేసీఆర్ సారు ఇండ్లిచ్చిండు.. తాము కేసీఆర్ కారు గుర్తుకే ఓటేస్తామంటు తెలిపారు. అనంతరం పట్టణంలోని మూడు, నాల్గు, ఐదో వార్డుల్లో ప్రచారం చేశారు. బీసీ కాలనీలోకి పద్మాదేవేందర్‌రెడ్డి రావడంతోనే యువకులు వార్డు సభ్యులు గజవాడ నాగరాజు ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చారు. నాల్గవ, ఐదో వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కొంత మంది నాయకులు వస్తారు, మాయమాటలు చెప్తారు, వారిని లెక్క చేయకుండా బీఆర్‌ఎస్ పార్టీ సీఎం కేసీఆర్‌కే ఓటేయాలన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు మీకేమీ ఇబ్బంది ఉండదని, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న తాను సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతి వార్డుకు సీసీ రోడ్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క కుటుంబానికి అందించామన్నారు. 13 ఏళ్ల కింద ఎమ్మెల్యేగా కనిపించిన వ్యక్తి ఇప్పుడు తన కొడుకు కోసం మెదక్ టికెట్‌ను ఆశించి భంగపడి అప్పటికప్పుడే కాంగ్రెస్ కండువా కప్పుకుని, ఓట్ల కోసం వస్తుండు వాళ్ల మాటలు నమ్మొద్దు. మోసగించి ఎమ్మెల్యే అయినంక పత్తాలేకుండా పోవడం వారి నైజం. అసెంబ్లీ టికెట్ల కోసం సభ్యత్వం లేకున్నా కాంగ్రెస్‌లో డబ్బులు తీసుకుని టికెట్ ఇచ్చిన గజదొంగ రేవంత్‌రెడ్డిఅని మండిపడ్డారు. ప్రజల కోసం సీఎం కేసీఆర్ సారు ప్రవేశపెట్టిన ఎన్నికల వాగ్దానాలన్నీ నెరవేరుస్తామన్నారు. ప్రతిఒక్కరికీ రోడ్లతో పాటు మౌలిక సదుపాయాలను కల్పించడమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ప్రచారంలో పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, పట్టణాధ్యక్షుడు గజవాడ నాగరాజు, రామాయంపేట మాజీ సర్పంచ్ పాతూరి ప్రభావతి, కౌన్సిలర్లు దేమె యాదగిరి, మల్యాల కవిత, సుందర్‌సింగ్, బొర్ర అనిల్, చంద్రపు శోభ, చిలుక గండాధర్, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, బీఆర్‌ఎస్ నాయకులు పుట్టి యాదగిరి, చంద్రపు కొండల్‌రెడ్డి, మల్యాల కిషన్, శ్యాంసుందర్, చింతల యాదగిరి, డైరెక్టర్లు చింతల రాములు, రాజు యాదవ్, మర్కు దత్తు, కోఆప్షన్ మెంబర్ బాలుగౌడ్, కౌసర్ బేగం, ఎస్కే హైమద్, బీఆర్‌ఎస్ నాయకులు కాలనీల వాసులు వెంకటి, యాదగిరి, చంద్రం, సిద్ధు, అరుణ్, అనిల్, రవి, శ్రీనువాస్, పోచయ్య, సత్తమ్మ, మాధవి, సుమలత, నవనీత, సౌందర్య, లక్ష్మి, రమేశ్, రాములు, నర్సింహులు, రమేశ్, ఇమ్రాన్, బాబుమియ, చాంద్‌పాష, షాదుల్, వాజిద్, దేవుని శ్రీనువాస్, కమ్మరి శ్రీను, స్వామి, యాదగిరి, భరత్, ప్రకాశ్, యాదేశ్, సంతోష్, మైసాగౌడ్, రాజు గౌడ్, గంగరాములు తదితరులు ఉన్నారు.


బీసీ కాలనీలో పటాకులు పేలుస్తున్న యువత


# కుట్రదారుల చేతుల్లో కాంగ్రెస్ పార్టీ

- ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను తుంగలో తొక్కింది
- కాంగ్రెస్‌కు టీపీసీసీ ప్రతినిధి బాలకృష్ణ
- ఆ పార్టీకి రాజీనామా

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 16: కాంగ్రెస్ పార్టీ కుట్రదారుల చేతుల్లోకి వెళ్లిపోయిందని, పెత్తందారి పోకడలకు అలవాటుపడ్డ ఆ పార్టీ అధినాయకత్వం ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను తుంగలో తొక్కిందని పీసీసీ ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఆరోపించారు. ఈ సందర్భంగా గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఒక కుటుంబంలో ఇద్దరికి టికెట్ ఇవ్వబోమని, ఐదేండ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారికే టికెట్ కేటాయింపు ఉంటుందని ప్రకటించి, నిబంధనలను ఉల్లఘించిందన్నారు. కొత్తగా పార్టీలో చేరిన పిల్లవాడికి మెదక్ టికెట్ ఎలా కేటాయిస్తారని, ఆ పిల్లవాడికి ఉన్న అర్హత ఏమిటీ, మెదక్ నాయకులకు లేనిదేమిటని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ప్రశ్నించారు. మూడు పర్యాయాలుగా పార్టీకి సేవలందిస్తున్న వారిని కాదని కొత్త వారికి టికెట్లు ఎలా ఇస్తారన్నారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టానం ఆర్యవైశ్యులకు సైతం ఒక్క టికెట్ కేటాయించలేదన్నారు. మెదక్ టికెట్ పార్టీ నాయకులకు కాకుండా అప్పుడే వచ్చిన వారికి టికెట్ కేటాయించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానన్నారు. డబ్బు సంచులకు అలవాటు పడ్డ పీసీసీ పెద్ద మెదక్ టికెట్‌ను తాడు బొంగరం తెలియని వ్యక్తికి ఇచ్చి కాంగ్రెస్ నాయకుల మనోభావాలు దెబ్బతీశారన్నారు. స్థానిక నాయకులను ఎవరిని సంప్రదించకుండా మైనంపల్లి కుటుంబానికి రెండు టికెట్లు కేటాయించడం ఏమిటని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.

**ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు**

కాంగ్రెస్ పార్టీ అత్యున్నత కమిటీ ఆమోదించిన ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కే దిక్కులేదని, పార్టీ మ్యానిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బాలకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ విశ్వాసం కోల్పోయిందన్నారు. మాటలకు కట్టుబడి లేని పార్టీలో ఉండటం కంటే పార్టీని విడవడమే మంచిదని నిర్ణయించుకుని తన అనుచరులతో కలిసి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పీసీసీ ప్రతినిధికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటింటారు. రాజీనామా పత్రాన్ని పీసీసీ అధ్యక్షుడికి పంపిస్తున్నట్లు పేర్కొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్నా మ్యాడం బాలకృష్ణ